# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

శుక్రవారం 29 08 2025

సంపుటి 1 సంచిక 120

పేజీలు : 02

UDYAM / TS-09-0148996





మీ బొజ్జ గణపయ్యని అందరూ చూడాలని అనుకుంటున్నారా? అయితే మీ ఏకదంతుని ఫోటో, ప్రాంతం వివరాలను మాకు వాట్సాప్ చేయండి

7337546647




# వీడని వానలు..

**రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు.**

**అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షా లు**

**నీట మునిగిన 200 ఎకరాల పంట**

**సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం**

**దశ, హైదరాబాద్**

అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. భారీగా కురిసిన వర్షాలు ఉమ్మడి మెదక్ జిల్లాను అతలాకుతలం చేశాయి. సిద్ధిపేట జిల్లా వర్గల్ మండలం గౌరారంలో అత్యధికంగా 23.5 సెంటిమీటర్ల వర్షం కురిసింది. కుండపోత వర్షానికి గౌరారంలో ఇళ్లలోకి వర్షపు నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వర్గల్, ములుగు, గజ్వేల్ ప్రాంతాల్లో చెరువు కుంటలు పొంగి పొరడడంతో వర్షం నీరు రహదారులపై చేరి రాకపోకలకు కొంతసేపు ఇబ్బంది ఏర్పడింది. లోతట్టు ప్రాంతాల్లోని పంటపొలాలు పూర్తిగా నీటమునిగాయి. వాగుల ఉద్ధృతికి పలుచోట్ల రహదారులు కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోయాయి.

### నీట మునిగిన 200 ఎకరాల పంట

దుబ్బాక మండలంలోని కూడవెల్లి వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. . శివ్వంపేట, నరసాపురం మండలంలో చెరువులు, కుంటలు అలుగులు పోస్తున్నాయి. అల్లాదుర్గంలో బట్టికుంట చెరువు కట్ట తెగడంతో దాదాపు 200 ఎకరాల్లో పంటనీట మునిగింది. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం దాతర్‌పల్లిలో కట్టు కాల్వ తెగిగ్రామం నుంచి వర్షపునీరు ప్రవహించింది. తూప్రాన్‌లో పలు కాలనీలు జలమయం అయ్యాయి. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వాసర్ వాగులో వరద ఉధృతికి కారు కొట్టుకు పోయింది. అందులో ప్రయాణిస్తున్న వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డాడు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. మేడ్చల్ నుంచి గౌడవెల్లి రోడ్డుపై వాగు ఉద్ధృతికి రాకపోకలు నిలిచిపోయాయి. మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎవరూ అటు వైపు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. లక్ష్మాపూర్ అలుగు పారి ఉధృతంగా ప్రవహిస్తోంది. పోలీసులు వాగుల వద్దకు వెళ్లవద్దని హెచ్చరించారు.

### సురక్షిత ప్రాంతాలకు తరలింపు

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు ముంచెత్తాయి. ఏజెన్సీ మండలాలు వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం,



తాడ్వాయిలో వర్షాలు దంచికొట్టాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వర్షం కారణంగా బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. భూపాలపల్లి సింగరేణి డివిజన్ లోని కాకతీయ ఖని2, 3 ఉపరితల గనుల్లో ఒక షిఫ్టు నడిచే పరిస్థితి లేక బొగ్గును తరలించే వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఎగువ నుంచి వస్తున్న వరదతో బొగత ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఏటూరునాగారం కమలాపూరం మధ్య జీడివాగు ఉద్ధృతి పెరిగింది. పలు చోట్ల ఇళ్లలోకి భారీగా నీరు చేరడంతో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. భారీ వర్షాలకు తాడ్వాయిలో మహిళ మృతి చెందింది. వరద బాధిత ప్రాంతాలతో పాటు మేడారంలో జంపన్నవాగు, రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద గోదావరి వరద ఉద్ధృతిని మంత్రి సీతక్క పరిశీలించారు. భారీవర్షాలు కురుస్తున్నందున ప్రజలు, యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## అధికారులను అప్రమత్తం చేయాలి

### కలెక్టర్లకు సిఎం రేవంత్ ఆదేశం



**దశ, హైదరాబాద్:** తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరద ప్రభావిత జిల్లాల్లోని అధికారులను అప్రమత్తం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలిచ్చారు. తక్షణం చేపట్టాల్సిన సహాయక చర్యలు పర్యవేక్షించాలని సిఎం ఆదేశాలు జారీ చేశారు. జూబ్లీహిల్స్ నివాసంలో రాష్ట్రంలో వర్షాలు, వరదల పరిస్థితి, సహాయక చర్యలపై సిఎం సమీక్షించారు. సమీక్షలో భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, సీతక్క, పలువురు అధికారులు పాల్గొన్నారు. వరద ప్రభావిత జిల్లాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏరియల్ రివ్యూ చేయనున్నారు. భారీ వర్షాలకు జలమయమైన కామారెడ్డి, మెదక్, నిర్మల్, నిజామాబాద్, సిరిసిల్ల జిల్లాలను హెలికాప్టర్ ద్వారా రేవంత్ పర్యవేక్షించారు.



గణపతి పూజలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు

## పెద్ద ఎత్తున వినాయక విగ్రహాల ఏర్పాటు ..



**దశ,హైదరాబాద్:** మహానగర పరిధిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో ఈ ఏడాది సుమారు 85 వేల విగ్రహాలు కొలువుదీరినట్లు తెలుస్తోంది. చిన్న చిన్న గల్లీలు, అపార్ట్‌మెంట్స్, ఇతర చిన్న విగ్రహాలు కలుపుకొని లక్ష విగ్రహాలు ఉంటాయని పోలీసులు అంచనా వేస్తున్నారు. వాటిలో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 60 వేల విగ్రహాలు నమోదుకాగా, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్స్ పరిధిలో సుమారు 25 వేల విగ్రహాలు కొలువుదీరినట్లు అధికారులు వెల్లడించారు. విగ్రహాలను సెక్టార్ల వారీగా లెక్కతీసి జియోట్యాగింగ్ చేస్తున్నారు. నిమజ్జనానికి వెళ్లే సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కాలనీలు, బస్తీల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు విగ్రహాల నిర్వాహకులతో మాట్లాడాలని ఉన్నతాధికారులు ఇప్పటికే ఇన్‌స్పెక్టర్లకు, సెక్టార్ ఎస్సైలకు దిశా నిర్దేశం చేశారు.

### సీఎం రేవంత్ రెడ్డి ఆకారంలో వినాయకుడి విగ్రహం



**హైదరాబాద్:** గోషామహల్ నియోజకవర్గం అఘాపురాలో సీఎం రేవంత్ రెడ్డి ఆకారంలో వినాయకుడి విగ్రహం పెట్టడం పెద్దఎత్తున చర్చనీయాంశంగా మారింది. ఈ మేరకు పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు నమోదు అయ్యాయి. హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా విగ్రహం పెట్టారంటూ ఎమ్మెల్యే రాజాసింగ్ సహా పలువురు బీజేపీ నాయకులు మండిపడ్డారు. ఈ మేరకు విగ్రహాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నగరవ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. దీంతో విగ్రహం పెట్టిన మండపాన్ని సౌత్ వెస్ట్ డీసీపీ సందర్శించారు. అనంతరం విగ్రహం తీసేయాలని ఆదేశించారు. పోలీసులు ఆదేశాల మేరకు సీఎం రేవంత్ రెడ్డి గెటప్ లో ఉన్న వినాయకుడి విగ్రహాన్ని తొలగించి మరో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు . వ్యక్తుల మీద అభిమానం ఉంటే వారిని అభిమానించాలే కాని, దేవతలకు వారి రూపాలను ఆపాదించి అవమానించవద్దని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## బాధితులకు అండగా ఉండండి

### పార్టీ శ్రేణులకు కేసీఆర్ ఆదేశం



**దశ, హైదరాబాద్:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తం కావడం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, వరంగల్ నుంచి ఖమ్మం దాకా పలు జిల్లాల్లో వరదలతో నివాసాలు నీట మునిగి, రోడ్లు తెగిపోయి రవాణా వ్యవస్థ అతలాకుతలమై, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావడం పట్ల తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వరద ప్రభావిత జిల్లాలకు చెందిన పార్టీ ముఖ్యనేతలకు అధినేత ఫోన్లు చేసి ఈ మేరకు అప్రమత్తం చేశారు. వరద బాధిత ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ వంతుగా సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ దిశగా పార్టీ శ్రేణులను అప్రమత్తం చేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అధినేత కేసీఆర్ సూచించారు.


## బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపి: పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్



**దశ, హైదరాబాద్:** విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను బిజెపి అడ్డుకుంటుందని టీ పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. బిజెపికి దమ్ముంటే వెంటనే ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహించి బీసీ బిల్లును ఆమోదించాలని, ఇండియా కూటమి పూర్తి మద్దతిస్తుందని ఆయన స్పష్టం చేశారు. వినాయక చవితి సందర్భంగా గాంధీభవన్ లో టీ పీసీసీ ప్రధాన కార్యదర్శులు నాగభూషణం. కొమరయ్య, ఉపాధ్యక్షుడు సురేష్, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణగౌడ్ , శ్రీనివాస్ గౌడులు గురువారం మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నెల రోజులపాటు పార్లమెంటు సమావేశాలు జరిగితే రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు జికిషన్ రెడ్డి, బండి సంజయ్, మిగతా బీజేపీ ఎంపీలు ప్రధానిని కలిసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశాల్ని ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు.

## పలు ట్రైన్లు రద్దు

**దశ, హైదరాబాద్:** తెలంగాణలో కురుస్తున్న కుండపోత వర్షాలు రైల్వే రవాణాపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. వరదనీటితో కొన్ని రైల్వే ట్రాక్‌లు మునిగిపోవడంతో.. దక్షిణ మధ్య రైల్వే అత్యవసర చర్యలు చేపట్టింది. పలు రైళ్లను రద్దు చేయగా, మరికొన్నింటిని మార్గమార్చారు.రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం కరీంనగర్-కాచిగూడ, కాచిగూడ-నిజామాబాద్, కాచిగూడ-మెదక్, మెదక్-కాచిగూడ, బోధన్-కాచిగూడ, ఆదిలాబాద్-తిరుపతి రైళ్లు రద్దు అయ్యాయి. గురువారం నిజామాబాద్-కాచిగూడ రైలు రద్దు కానుంది. మహబూబ్‌నగర్-కాచిగూడ, షాద్‌నగర్-కాచిగూడ రైళ్లను కొంత దూరం వరకే నడిపి పాక్షికంగా రద్దు చేశారు.కామారెడ్డి-బికనూర్-తలమడ్ల, అకన్నపేట్-మెదక్ మధ్య రైల్వే ట్రాక్‌పై వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని అధికారులు వెల్లడించారు.



పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సాయి కుటీర్ కమ్యూనిటీ హాల్ పరిధిలో పూజలలో పాల్గొన్న భక్తులు

**దశ**
నిజం.. నిర్భయంగా..

02
శుక్రవారం
29-8-2025
WWW.DASHANEWS.COM



# వినియోగదారుల మన్ననలను పొందాలి

❖ *తాటి బెల్లం టీతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు*

**దశ, సూర్యాపేట ప్రతినిధి:** వినియోగదారుల మన్ననలను పొందాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెం చంద్రశేఖర్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం 60 ఫీట్ రోడ్ లో తాటి బెల్లం టి షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో ఎదగాలని అన్నారు. పేద, ధనిక తేడా లేకుండా అందరూ తాగేది తాటి బెల్లం టీ మాత్రమే అని అన్నారు. అనంతరం నిర్వాహకులు తాటి వెంకటేశ్వర్లు, హరిత మాట్లాడుతూ. తాటి బెల్లం టీ అనేది టీలో సాధారణ పంచదార బదులు తాటి బెల్లం (పామ్ షుగర్) ఉపయోగించి తయారుచేసే ఆరోగ్యకరమైన పానీయం అని తెలిపారు. ఈ టీ తాగడం వల్ల రోజంతా ఎనర్జీగా ఉండేలా చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గండూరి రమేష్, అన్నెపర్తి రాజేష్, బొలిశెట్టి మధు. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



వినాయక చవితిని పురస్కరించుకొని గణనాథుని మొదటి రోజు, రెండవ పూజలు పలు కాలనీల అసోసియేషన్ సభ్యులు, భక్తులు ఘనంగా నిర్వహించారు. పూజకు వివిధ కాలనీ నుండి భక్తులు భారీగా హాజరయ్యారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నామని భక్తులు తెలిపారు. ఇందులో భాగంగా పెద్ద అంబర్ పేట మున్సిపాలిటిటీ పరిధిలోని పలు విధుల్లో నెలకొల్పిన వినాయక మండపాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఎల్బినగర్ లో అజాద్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గణనాథుని మొదటి రోజు పూజ అసోసియేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు.





అబ్దుల్లాపూర్మెట్ మండలం గండి చెరువు గ్రామంలో



పెద్ద అంబర్ పేటలో





నల్గొండ జిల్లా నకిరేకల్‌లో

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు



**దశ, చివ్వేంల :** కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రతి ఒక్క అర్హునికి లబ్ధి చేకూరుతుందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. గురువారం చివ్వేంల మండలంలోని తుల్జారావుపేట గ్రామంలో బానోతు సంధ్య, షేక్ నజీరా బేగం, కీత లావణ్య ల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసిన అనంతరం వారు కొత్తగా మంజూరైన లబ్దిదారులకు రేషన్ కార్డులను అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు. త్వరగా ఇండ్లను నిర్మాణం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్,మాజీ జెడ్పిటిసి చింతమళ్ళ రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ఎలిమినేటి అభినయ్ నాయుడు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నోజు నర్సింహ చారి, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, డీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెన్న మధుకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొగదాల లక్ష్మణ్ గౌడ్, పందిరి మల్లేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తిపాక వేణుధర్, పత్తిపాక వెంకటేశ్వర్లు, గ్రామశాఖ అధ్యక్షుడు మోహన్ బాబు, రంగారావు, బాలాజీ, అశోక్, సైదులు, త్రివేణి, బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.



# టీజేఎస్ ఆధ్వర్యంలో బాధితులకు ఆశ్రయం, భోజనం

**దశ, హుజురాబాద్/కేశపట్నం:** మోలంగూరు గ్రామంలో అకాల వర్షాల వల్ల ఇల్లు పూర్తిగా కూలిపోయిన జంపాల చిట్టిబాబు కుటుంబాన్ని టీజేఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మోరె గణేష్ ఆదుకున్నారు. భయాందోళనతో గడిపిన ఆ కుటుంబానికి ఎమ్మార్వో సురేఖతో కలిసి రైతు వేదికలో ఆశ్రయం కల్పించారు. అంతేకాకుండా, మోరె గణేష్ ఆధ్వర్యంలో వారికి భోజనం, బ్రెడ్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగాఎమ్మార్వో సురేఖ మాట్లాడుతూ, ఈ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నాయకులు మోరే ప్రభాకర్, కార్యదర్శి శ్రీనివాస్, కారోబార్ దాసరి మొగిలి, చిన్ని, రాజ్ కుమార్, దాసర శివ స్వామి, మోరే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఫోన్ చేయగానే స్పందించి సహాయం చేసిన మండల పంచాయతీ అధికారి, ఎమ్మార్వోలకు మోరె గణేష్ ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ బహుజన్ సమాజ్ పార్టీకి నూతన రథసారధి గా ఇబ్రాం శేఖర్



**దశ, హైదరాబాద్:** తెలంగాణ బహుజన్ సమాజ్ పార్టీకి నూతన రథసారధి వచ్చారు. పార్టీ జనరల్ సెక్రెటరీతో పాటు బడంగ్‌పేట మున్సిపాలిటీకి డిప్యూటీ మేయర్‌గా పని చేసిన ఇబ్రాం శేఖర్‌ను అధ్యక్షుడిగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి నియమించారు. బుధవారం లక్నోలో జరిగిన సమావేశంలో ఈ ప్రకటనను అధికారికంగా వెల్లడించారు. కొద్ది రోజుల క్రితం రాష్ట్ర అధ్యక్ష పదవికి మంద ప్రభాకర్ రాజీనామా చేశారు. దీంతో నూతన అధ్యక్షుడు ఎంపిక అనివార్యం అయింది. దీంతో అధ్యక్ష పదవికి నామినేషన్లు తీసుకున్నారు. సుమారు ఎనిమిది మంది అధ్యక్ష పదవికి పోటీపడగా.. ఎప్పటి నుంచో అధ్యక్ష రేసులో ముందు వరుసలో ఉన్న ఇబ్రాం శేఖర్‌కే అవకాశం దక్కింది.

## 2013లో బీఎస్పీలోకి ఎంట్రీ

గతంలో ఎమ్మార్పీఎస్‌లో పనిచేసిన ఇబ్రాం శేఖర్.. 2013లో బీఎస్పీ ఫౌండర్ కాన్షీరాం ఆశయాలతో బీఎస్పీలో చేరారు. ఇక అప్పటి నుంచి పార్టీలో వివిధ పదవుల్లో కొనసాగుతూ వచ్చారు. రెండు సార్లు జనరల్ సెక్రెటరీగా, ఒకసారి స్టేట్ సెంట్రల్ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వహించారు. బీఎస్పీ నుంచి పలుమార్లు ఎన్నికల్లో గెలిచిన ఏకైక నాయకుడిగా ఆయనకు మంచి పేరుంది.

# ముంబై భవనం కూలి 14 మంది మృతి!

**దశ, ముంబై:** మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ముంబై సమీపంలోని విరార్ ప్రాంతంలో నాలుగంతస్తుల నివాస భవనం ఒకటి కుప్పకూలిన ఘటనలో 14 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. సుమారు పదేళ్ల క్రితం నిర్మించిన ఈ భవనాన్ని 'అత్యంత ప్రమాదకరమైనది'గా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు గతంలోనే గుర్తించి హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిసింది. శిథిలాల కింద ఇంకా 10 నుంచి 11 మంది వరకు చిక్కుకొని ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి

# రైతాంగానికి సరిపడా యూరియా అందించాలి

❖ *మాజీ ఎంపిపి తాటికొండ సీతయ్య డిమాండ్*



**దశ సూర్యాపేట ప్రతినిధి :** రైతులు వరి నాట్లు వేసుకొని యూరియా కోసం పడిగాపులు పడే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో దాపురించిందని మాజీ ఎంపిపి, తుంగతుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం వద్ద రైతులతో కలిసి సీఈఓ యాదగిరికి మేమారాండం అందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దొంగరి శ్రీనివాస్, గాజుల యాదగిరి, గుండగాని దుర్గయ్య, బోయిని భాస్కర్, కొండగడుపుల నాగయ్య, ఉప్పుల నాగమల్లు, పూర్ణ నాయక్, శ్రీను నాయక్, శంకర్ నాయక్, గోపగాని వెంకన్న, రాములు నాయక్, మన్నూరు పోతారాజు, ప్రవీణ్, కదారి దాసు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు పాక్షికంగా కూలిన ఇల్లు

❖ *జిల్లా అధికారులకు నివేదిక అందజేత: మండల పరిషత్ అభివృద్ధి అధికారి సునీత*



**దశ, హుజూరాబాద్:** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా హుజూరాబాద్ మండలం, ధర్మరాజుపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో నివసించే తాండ్ర సరోజన, సమ్మయ్య దంపతుల ఇల్లు పాక్షికంగా కూలిపోయింది. దీంతో గురువారం రోజున మండల పరిషత్ అభివృద్ధి అధికారి సునీత, మండల పంచాయతీ అధికారి సతీష్ కుమార్ ఘటనా స్థలాన్ని సందర్శించారు. కూలిపోయిన ఇంటిని పరిశీలించిన అధికారులు, నష్టంపై పూర్తి నివేదికను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించారు. ఈ పరిశీలనలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సప్నతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. బాధితులకు త్వరలో సహాయం అందే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# బావిని పూడ్చాలని వినతి పత్రం



**దశ,తిరుమలగిరి:** తిరుమలగిరి మండల కేంద్రంలోని తొండ గ్రామ పరిధిలో బావిని పూడ్చి మా ప్రాణాలను కాపాడాలని తొండ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మండల అభివృద్ధి అధికారికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ నాగులగని మోహనరావు గడ్డం ఉదయ్ ఇంటి పరిసరాలలో ఉన్న పాత బావిలో వ్యర్థ పదార్థాలు వేయటం దానికి తోడు వర్షాకాలం కావటంతో నీరు చేరటంతో దుర్గంధ వాసనలతో దోమలతో అక్కడవీధిలోనిప్రజలకుఇబ్బందులు కలుగుతున్నాయనిరోగాల బారిన పడుతున్నారన్నారు.ఈకార్యక్రమంలో మోహన్ రావు గొడుగు రమేష్ లక్ష్మణ్ బిక్షపతి రవి మల్లేష్కృష్ణయ్యా మహేష్తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**దశ, తార్నాక:** గుర్తుతెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఓయూ పోలీసు కానిస్టేబుల్లు ఈ నెల 25న బ్లూ కోల్ట్స్ (బిసి3) విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఓయూ క్యాంపస్లోని ఏ గ్రౌండ్ సింథటిక్ రన్నింగ్ ట్రాక్ ప్రక్కన ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గమనించిన దేవిదాస్ అనే వ్యక్తి 100 డయల్ చేసి సమాచారం ఇచ్చారు. దీంతో వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు 108 అంబులెన్స్ ద్వారా ఆ వ్యక్తిని చికిత్స నిమిత్తం గాంధీ హాస్పిటల్కు తరలించారు. చికిత్స పొందుతూ ఈ నెల 26న మృతి చెందాడు. బ్లాక్ ఆండ్ లైట్ బ్రౌన్ కలర్ గీతలు ఉన్న షర్టు, బ్లాక్ ప్యాంట్ను చనిపోయిన వ్యక్తి వయస్సు ధరించి ఉన్నారు. ఇతని దాదాపు 30 సంవత్సరాల ఉంటుందనీ పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


# అంబేద్కర్ భవనాన్ని వినియోగంలోకి తేవాలి: మల్లెపాక సాయిబాబు



**దశ, తుంగతుర్తి:** తుంగతుర్తినియోజకవర్గ కేంద్రంలో నిర్మించినటువంటి అంబేద్కర్భవనం వినియోగంలోకి తీసుకురావాల ని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా కోరారు. గురువారం పలువురు గ్రామస్తులతో కలిసి సూర్యాపేటలో అదనపు కలెక్టర్ రాంబాబు జిల్లా అధికారికి వినతి పత్రం అందించచారు . కోటి రూపాయల వ్యయంతో నిర్మించినటువంటి అంబేద్కర్ భవనం ఆర్భాటంగా ప్రారంభించి విద్యుత్స స దుపాయం, నీటి సదుపాయం, ప్రహరీ లేక వృథాగా ఉన్నదని వెంటనే విద్యుత్, నీరు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. "దళితుల అభివృద్ధి కొరకు నిర్మించినటువంటి అంబేద్కర్ భవనాన్నిసద్వినియోగపర్చాలన్నారు" ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నాయకులు బొంకూరు నవీన్ పలువురు బిజెపి నాయకులు.గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలపై అసెంబ్లీలో నిలదీయండి

**మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డికి తెలంగాణ యువజన సంఘం వినతి**



**దశ సూర్యాపేట ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేసేలా ఆగస్టు 30 నుండి జరుగనున్న అసెంబ్లీ సమావేశాల్లో తమ సమస్యలపై మాట్లాడాలని కోరుతూ తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగ సంతోష్ రెడ్డి లు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ త్వరగా అమలుచేయాలని, విద్యార్థులు, యువత పక్షాన ప్రశ్నించి.. హామీలు అమలయ్యేవరకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భాషపంగు సునీల్, జిల్లా అధ్యక్షులు పూరెల్ల విప్లవ కుమార్, ధరావతు శివ, చెరుకు నగేష్, తుమ్మల క్రాంతి కుమార్, బంటు సందీప్, మేరెడ్డి శివ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.